విశ్వసేన వాయిస్
ఆన్‌లైన్ ఈ-పేపర్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా..
మండలాలు, నియోజక వర్గాలు, జిల్లాల వారీగా
విలేకరులు కావలెను.
ప్రకటనల కొరకు సంప్రదించండి
9182978241

అను దినం - జనం వాయిస్
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

సంపుటి : 1 | సంచిక : 9 | ఎడిటర్ : ఎం. రవీందర్ | ఆదివారం - ఫిబ్రవరి 25-2024 | పేజీలు : 3

## జనం నుండి..
# వనంలోకి సమ్మక్క



- నెల రోజుల వ్యవధిలో 55 లక్షల మంది.
- నాలుగు రోజుల లో 1కోటి 30 లక్షల మంది దర్శనం

**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, మేడారం :** తెలంగాణలో మేడారం మహాజాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తున్న పూజారులు. గద్దెల వద్ద పూజలు నిర్వహించిన అనంతరం వన ప్రవేశం చేశారు. చిలుకలగుట్టకు సమ్మక్క, కన్నేపల్లికి సారలమ్మ?ను సాగనంపనున్నారు. దీంతో వనప్రవేశంకు మూడంచెల రోప్ పార్టీతో పోలీసులు భద్రతా ఏర్పాటు చేశారు పోలీసుల అధికారులు. డోలి వాయిద్యాలు, ఆదివాసి ఆచార సాంప్రదాయాలతో వన ప్రవేశం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దీంతో మేడారం జాతర చరిత్రలో సరికొత్త రికార్డ్ నెలకొంది. జాతరకు ముందు నెల రోజుల వ్యవధిలో 55 లక్షల మంది దర్శించుకున్నట్లు తెలిపారు అధికారులు.నాలుగు రోజుల జాతరలో 1కోటి 30 లక్షల మంది భక్తులు సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్నారని అధికారికంగా ప్రకటించింది ప్రభుత్వం. శని, ఆదివారాలు కలిపి మరో 10 లక్షల మంది దర్శించుకుంటారని భావిస్తోంది అధికార యంత్రాంగం.జాతర సక్సెస్?కు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు జిల్లా మంత్రి సీతక్క. నాలుగు రోజుల జాతరలో సమ్మక్క సారక్క దేవతలకు పలువురు ప్రముఖులు మొక్కులు తీర్చుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిలి సై సౌందర్ రాజన్, స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, అర్జున్ ముండాతో పాటు రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, విప్ రాంచంద్రనాయక్ ఆమ్మవారిని దర్శించుకున్నారు. కేవలం తెలంగాణ నుంచే కాకుండా..ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వనదేవతలను దర్శించుకున్నారు. జాతరలో దోపిడీ దొంగలను పసిగట్టేందుకు ఏర్పాటు చేసిన బారి కమాండ్ కంట్రోల్ రూమ్ సత్ఫలితాలనిచ్చింది. ఉచిత బస్సు ప్రయాణం ప్రభావంతో ఈసారి భక్తులు సంఖ్య భారీగా పెరిగింది. 6 వేల బస్సులు నడిపినట్లు ఆర్టీసీ అధికారికంగా పేర్కొంది.జాతరలో తప్పిపోయిన 1280 మందిని బంధువుల చెంతకు చేర్చినట్లు అధికారులు తెలిపారు.

## టికెట్ల ప్రకటనతో...
# భగ్గుమన్న నిరసనలు

### అజ్ఞాతంలోకి టీడీపీ , జనసేన నేతలు



**విశ్వసేన వాయిస్,ఫిబ్రవరి 24, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, జనసేన కూటమి పోటీ చేయబోయే స్థానాలు, అభ్యర్థుల మొదటి జాబితా విడుదలైంది. మొదటి జాబితాలో మొత్తం 118 సీట్లను ప్రకటించారు..అందులో టీడీపీ నుంచి 94 మంది అభ్యర్థులను ప్రకటించగా.. జనసేన 24 అసెంబ్లీ స్థానాల్లో, మూడు పార్లమెంట్ స్థానాల్లోనూ జనసేన పోటీ చేయబోతోంది. అయితే ఇప్పుడు మాత్రం 5 అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే జనసేన అభ్యర్థులను ప్రకటించారు పవన్ కల్యాణ్.

అసెంబ్లీ టికెట్లు ప్రకటనతో విజయనగరం జిల్లాలో అసమ్మతి సెగలు రాజుకున్నాయి. మొదటినుండి టిక్కెట్లపై ఆశలు పెట్టుకున్న నాయకులు అవకాశం దక్కకపోవడంతో నిరసనలకు దిగారు. గజపతినగరం నియోజకవర్గంలో ఇప్పటివరకుఇన్‌చార్జిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడును ప్రక్కనబెట్టి కొండపల్లి శ్రీనివాసరావు అనే కొత్త అభ్యర్థిని ప్రకటించింది టీడీపీ. దీంతో డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. టికెట్ల ప్రకటన జరిగిన వెంటనే కార్యకర్తలతో సమావేశమయ్యారు. త్వరలో తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.2006లో బొబ్బిలి ఎంపీగా కొండపల్లి పైడితల్లి నాయుడు ఆకస్మిక మృతితో వచ్చిన ఉప ఎన్నికల్లో పైడితల్లి నాయుడు రాజకీయ వారసుడిగా ఆరంగ్రేటం చేసి ఉపఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు కొండపల్లి అప్పలనాయుడు. ఆ ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓటమి పాలైన కేఏ నాయుడు తరువాత 2014లో గజపతినగరం నుండి పోటీచేసి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తరువాత 2019లో ఇదే నియోజకవర్గం నుండి పోటీ చేసి బొత్స అప్పల నరసయ్య చేతిలో ఓటమిపాలయ్యారు. అప్పటినుండి నియోజకవర్గంలో ఇంచార్జిగా కొనసాగుతూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు.

అయితే ప్రస్తుతం కె ఏ నాయుడును పక్కనబెట్టిన టీడీపీ అధిష్టానం ఆయన సోదరుడు కొండపల్లి కొండలరావు తనయుడు శ్రీనివాసరావును రానున్న ఎన్నికల్లో బ రి ల్లో కి దించుతోంది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గంలో గట్టిపట్టున్న కేఏ నాయుడు తన అన్న కొడుకు శ్రీనివాసరావుకి సహకరిస్తాడా లేక పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తాడా అన్నదీసర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కే ఏ నాయుడు తీసుకునే నిర్ణయంపై టీడీపీ గెలుపోటములు ఆధారపడి ఉన్నాయని అంటున్నారు ఆ పార్టీ కార్యకర్తలు. ఇక్కడ వైసీపీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడు బొత్స అప్పల నర్సయ్య పోటీ చేయటంతో ఆయనపై టీడీపీ నుండి కొండపల్లి శ్రీనివాసరావు పోటి చేయడం ఆసక్తిగా మారింది.ఇక, మరోవైపు నెల్లిమర్ల నియోజకవర్గంలో సైతం అసమ్మతి సెగలు పెల్లుబీకాయి. నెల్లిమర్లలో ఇప్పటివరకు టీడీపీ ఇంచార్జిగా కర్రోతు బంగారు రాజు కొనసాగుతున్నారు. అధిష్టానం పిలుపుతో అనేక పార్టీ కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. నియోజకవర్గంలో టీడీపీ రెండుసార్లు మినహా ఎప్పుడూ ఓడిపోయిందీ లేదు. ఇక్కడ టీడీపీకి బలమైన క్యాడర్ ఉంది. అంతేకాకుండా గత ఎన్నికల్లో ఇక్కడి నుండి జనసేన తరుపున పోటీ చేసిన లోకం నాగ మాధవికి కేవలం ఎనిమిది వేల పైచిలుకు ఓట్లు మాత్రమే వచ్చాయి. అంతే కాకుండా తూర్పు కాపు సామాజిక వర్గం అధికంగా ఉన్న నియోజకవర్గం. అయితే అనుహ్యంగా జనసేన పార్టీ అభ్యర్థిగా నాగ మాధవి పేరు తెరపైకి వచ్చింది. ఓసీ సామాజిక వర్గానికి చెందిన లోకం నాగ మాధవికి టికెట్ ఇవ్వటంపై టీడీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి. ఇంచార్జి బంగార్రాజు ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు.

# లాస్యను ఆకాశ్ బలవంతంగా తీసుకువెళ్లడు

## -కుటుంబ సభ్యుల ఆరోపణలు



**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24,హైదరాబాద్:** దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబ సభ్యులు సంచలన ఆరోపణలు చేశారు. లాస్య మృతికి ఆమె పీఏ, డ్రైవర్ ఆకాశ్ కారణమని అంటున్నారు. లాస్యను ఆకాశ్ బలవంతంగా తీసుకువెళ్లినట్టు చెబుతున్నారు. ఇప్పటికే ఆకాశ్‌పై పోలీసులకు లాస్య సోదరి నివేదిత ఫిర్యాదు చేశారు. ఆకాశ్‌పై కేసు నమోదు చేసిన పటాన్ చెరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అతడు కారును నిర్లక్ష్యంగా నడిపాడని లాస్య సోదరి ఇప్పటికే ఫిర్యాదులో పేర్కొన్నారు. కారు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఆకాశ్ నుంచి ఇప్పటికే పటాన్‌చెరు పోలీసులు స్టేట్‌మెంట్ తీసుకున్నారు. మేజిస్ట్రేట్ ముందు వాగ్మూలం ఇచ్చాడు. ప్రమాదం ఎలా జరిగిందో తనకు అర్థం అవ్వట్లేదంటూ ఆకాశ్ చెప్పాడు.లాస్య భోజనం కోసం వెళ్దామని చెప్పడంతో హొటల్స్ వేతుకుంటూ వెళ్లామని అన్నాడు. దర్గా నుండి హైదరాబాద్ చేరుకుని.. లాస్య కార్లో ఉన్న తన అక్క కూతుర్ని ఇంకో కార్లో ఎక్కించామన్నాడు. తాము పటాన్ చెరు వైపు బయలుదేరామని, యాక్సిడెంట్ టైంలో తన మైండ్ బ్లాంక్ అయ్యిందని చెప్పాడు. నిర్లక్షంగా, అతివేగంగా నడపడం వల్లే కారు ప్రమాదం జరిగిందని పటాన్ చెరు డీఎస్పీ అంటున్నారు.

# ధరణి లోపాలను సరి చేయండి




- 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి
- మెరుగైన రెవిన్యూ రికార్డుల నిర్వహణకు చట్ట సవరణ
- పోర్టల్ ఏజెన్సీపై సమగ్ర విచారణ
- సీఎం రేవంత్ రెడ్డి



**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24,హైదరాబాద్:** పెండింగ్ దరఖాస్తులకు వెంటనే పరిష్కారం మార్చి మొదటి వారంలోనే తగిన ఏర్పాట్లుధరణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. మార్చి మొదటి వారంలోనే అన్ని మండల తహసీల్దార్ ఆఫీసుల్లో వీటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ధరణి కమిటీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన విధి విధానాలను రూపొందించాలని రెవిన్యూ శాఖను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ధరణిలో 2.45 లక్షల పెండింగ్ కేసులున్నాయి. వీటిని వెంటనే పరిష్కరించేందుకు ఏమేం మార్గాలున్నాయని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే వీటిని పరిష్కరించేందుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని, మార్చి మొదటి వారంలోనే అందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులకు సూచించారు.

ఈరోజు సచివాలయంలో ధరణి కమిటీతో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు శ్రీ ఎం. కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ శ్రీ రేమండ్ పీటర్, అడ్వకేట్ శ్రీ సునీల్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ కలెక్టర్ శ్రీ బి. మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ నవీన్ మిట్టల్, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీ శేషాద్రి, ప్రాజెక్టు డైరెక్టర్ సీఎంఆర్వో శ్రీ వి. లచ్చిరెడ్డి, ఉన్నతాధికారులు సమావేశంలో ఉన్నారు.2020లో అమల్లోకి వచ్చిన ఆర్వో ఆర్ చట్టంలోనే లోపాలున్నాయని ధరణి కమిటీ ముఖ్యమంత్రికి నివేదించింది. గత ప్రభుత్వం మూడు నెలల్లో హడావుడిగా చేపట్టిన రెవిన్యూ రికార్డుల నవీకరణతో నే కొత్త చిక్కులు వచ్చాయని చెప్పారు. ఆ రికార్డులనే ధరణికి ప్రామాణికంగా తీసుకోవటంతో భూముల సమస్యలు, భూముల రికార్డుల వివాదాలు ఎక్కువయ్యాయని అన్నారు. దీంతో లక్షలాది సమస్యలు ఉత్పన్నమయ్యాయని, కనీసం పేర్లలో చిన్న అక్షర దోషాలున్నా సరిదిద్దుకునేందుకు జిల్లా కలెక్టర్ దాకా వెళ్లాల్సి వస్తుందని వివరించారు. దాదాపు 35 మాడ్యుల్స్ ద్వారా ధరణి డేటాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు రెవిన్యూ శాఖ అవకాశం ఇచ్చిందని, కానీ ఏ మాడ్యుల్లో దేనికి దరఖాస్తు చేసుకోవాలనే అవగాహన లేకపోవటంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని కమిటీ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. లక్షలాది దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయని, ఒక్కో తప్పును సవరించుకోవాలంటే వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉండటం రైతులకు భారంగా మారిందని తెలిపారు. అటు రిజిస్ట్రేషన్ల శాఖ, ఇటు రెవిన్యూ శాఖల మధ్య సమన్వయం లోపంతో నిషేధిత జాబితాలో ఉన్న భూముల క్రయ విక్రయాలు కూడా జరుగుతున్నాయని చర్చ జరిగింది. ధరణి డేటాను వ్యవసాయ శాఖ ప్రామాణికంగా తీసుకొని రైతు బంధు ఖాతాలో జమ చేయటంతో ఇప్పటికే కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని చర్చ జరిగింది. ఇప్పుడున్న ధరణి లోపాలను సవరించాలంటే చట్ట సవరణ చేయటం లేదా కొత్త ఆర్ వో ఆర్ చట్టం చేయటం తప్ప గత్యంతరం లేదని కమిటీ సభ్యులు ముఖ్యమంత్రికి నివేదించారు. కమిటీ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా రైతుల భూముల రికార్డుల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. అవసరమైతే చట్ట సవరణ చేయటం లేదా.. కొత్త చట్టం తీసుకు వచ్చే అంశాలను పరిశీలిద్దామని చెప్పారు. ధరణిలో ఇప్పుడున్న లోపాలు, సమస్యలన్నీ మరింత లోతుగా అధ్యయనం చేయాలని కమిటీకి సూచించారు. ఎలాంటి భూవివాదాలు, కొత్త చిక్కులు లేకుండా దోషరహితమైన భూముల రికార్డులను నిర్వహించాలని సీఎం అన్నారు. అందుకు అవసరమైన పరిష్కారాలను కూడా అన్వేషించాలని కమిటీని కోరారు. ప్రభుత్వం తీసుకునే తదుపరి నిర్ణయాలతో ఇప్పుడున్న లోపాలకు అడ్డుకట్ట వేయటంతో పాటు కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఇప్పుడున్న పెండింగ్ దరఖాస్తుల్లో సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న ఏజెన్సీపై సమగ్ర విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సీసీఎల్ఏ అధ్వర్యంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ఈ పోర్టల్ ను ప్రైవేటు ఏజెన్సీలకు ఎందుకు అప్పగించారని సీఎం ప్రశ్నించారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతుల భూముల రికార్డులు మొత్తం విదేశీ కంపెనీల చేతుల్లో ఉన్నాయని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన భూముల డేటాను, ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలన్నీ ఏజెన్సీ దగ్గర ఉంచటాన్ని ముఖ్యమంత్రి తప్పు బట్టారు. భూముల రికార్డుల డేటాకు భద్రత ఉందా.. సురక్షితంగా ఉన్నట్టా.. లేనట్టా.. అని అనుమానాలు వ్యక్తం చేశారు. 2018లో టెక్నికల్, ఫెనాన్సియల్ బిడ్డింగ్, అర్హతల ఆధారంగా ఐఎల్ ఎఫ్ఎస్ అనే కంపెనీకి అప్పటి ప్రభుత్వం ధరణి పోర్టల్ డిజైన్ డెవెలప్?మెంట్? ను అప్పగించిందని అధికారులు బదులిచ్చారు. ఆ కంపెనీ దివాళా తీసిందని, తర్వాత టెర్రాసిస్ అని పేరు మారటం, డైరెక్టర్లు అందరూ మారిపోవటం, తర్వాత వాటాలు అమ్ముకొని ఫాల్కాన్ ఇన్వెస్టెమెంట్ కంపెనీగా చేతులు మారటంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. బిడ్ దక్కించుకున్న కంపెనీ తమ ఇష్టానుసారంగా పేర్లు మార్చుకొని, ఏకంగా కంపెనీలనే మార్చితే ప్రభుత్వం ఎలా అంగీకరించిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. భూముల రికార్డుల డేటాను ఎవరికి పడితే వారికి, విదేశీ కంపెనీలకు కూడా అప్పగించే నిబంధనలున్నాయా.. అని అధికారులను ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

2018లో రూ.116 కోట్లకు ధరణి టెండర్ దక్కించుకున్న కంపెనీ తమ వాటాలను దాదాపు పన్నెండు వందల కోట్లకు అమ్ముకోవటం విస్మయం కలిగించిందని సీఎం అన్నారు. మన రికార్డులన్నీ వాళ్ల దగ్గరే ఉన్నందున.. విలువైన భూములను పేర్లు మార్చుకోలేదని గ్యారంటీ ఏముందని ప్రశ్నించారు. కొన్ని సందర్భాల్లో అర్ధరాత్రి కూడా భూముల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయని, ధరణి పోర్టల్ నిర్వహణపై నియంత్రణ, అజమాయిషీ లేదా.. అని సీఎం రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు.

విశ్వసేన వాయిస్
ఆదివారం 25 ఫిబ్రవరి, 2024



# లోక్ సభ ఎన్నికల్లో త్రిముఖ పోటీ

## సరికొత్త వ్యూహాలతో పార్టీలు..

విశ్వసేన వాయిస్, , ఫిబ్రవరి 24,హైదరాబాద్:
తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోరు హీటెక్కుతోంది. అన్ని ప్రధాన పార్టీలు సమరానికి సిద్ధమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఉత్సాహంతో అధికార పార్టీ దూసుకుపోతోంది. ఆనవాయితీ ప్రకారం అధిష్టానం నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడకుండా.. సందర్భాన్ని బట్టి అభ్యర్థులను ప్రకటిస్తూ.. ముందుకెళ్తోంది తెలంగాణ కాంగ్రెస్. ఇక మోదీ చరిష్మాతో సత్తా చాటాలని చూస్తున్న బీజేపీ బీజేపీ కూడా.. విజయ సంకల్ప్ యాత్రతో ప్రజల్లోకి వెళ్తూ.. నేడో రేపో తొలిజాబితాకు సిద్ధమైంది. అయితే.. బీఆర్ఎస్ మాత్రం అసెంబ్లీ ఎన్నికల్లో చూపించినంత దూకుడు.. పార్లమెంట్ పోరులో చూపించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా దెబ్బతిన్న బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల్లో అయినా పట్టునిలుపుకుని సత్తా చాటేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 'సారు కారు 16' పేరుతో ప్రజల్లోకి వెళ్లినా.. అది కూడా.. అంతకుముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత భారీ మెజారిటీ సాధించినా.. 9 సీట్లు మాత్రమే గెలుపొందారు. గత లోక్‌సభ ఎన్నికల్లో అప్పటికప్పుడు పార్టీలో చేరిన వారికి, వ్యాపారవేత్తలకు, పారాషుట్ లీడర్లకు టికెట్లు కేటాయించిన పార్టీ.. ఇప్పుడు మాత్రం అన్ని విషయాల్లోనూ ఆచితూచి అడుగులు వేస్తోంది బీఆర్ఎస్. సామాజిక సమీకరణాలు, ఉద్యమ నేపథ్యం, గెలుపు అవకాశాలను బేరీజు వేసుకొని టికెట్లు కేటాయిస్తోంది.గతంలో ఉన్న పరిస్థితి కూడా ఇప్పుడు లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. దీంతో.. రెండు పార్టీలతోనూ పోటాపోటీగా భారత రాష్ట్ర సమితి పోరాడాల్సి ఉంది. దీంతో.. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహించిన బీఆర్ఎస్.. ఆ సమాచారంతో అభ్యర్థుల వారిగా సర్వేలు కూడా నిర్వహిస్తోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన ఎమ్మెల్యేలకు కూడా ఎంపీ టికెట్లను అవకాశం కల్పించనున్నారు. ఒకవైపు కాంగ్రెస్ మరోవైపు బిజెపి 2 ఎంపీ ఎన్నికల కోసం దూకుడుగా వ్యవహరిస్తున్నా.. బీఆర్ఎస్ మాత్రం ఆచితూచి అడుగులు వేస్తుంది. ఎన్నికల షెడ్యూల్ తర్వాతనే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తుంది. ఈ లోపు పార్లమెంటు ఎన్నికల్లో ఎజెండాగా నీటి పోరు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై ఆందోళన చేయాలని ఆలోచిస్తుంది. మరోవైపు.. లోక్ సభ సమరానికి తెలంగాణ కాంగ్రెస్ సై అంటోంది. రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాలకు గాను.. 14 చోట్ల గెలవాలనే టార్గెట్ పెట్టుకున్న కాంగ్రెస్.. ఇప్పటికే టికెట్లపై కసరత్తు పూర్తి చేసింది. అంతేకాకుండా.. ఆనవాయితీ ప్రకారం అధిష్టానం నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడకుండా.. సందర్భాన్ని బట్టి అభ్యర్థులను ప్రకటిస్తోంది. మహబూబ్ నగర్ స్థానం నుంచి చల్లా వంశీ చంద్ రెడ్డి పోటీ చేస్తారని సీఎం రేవంత్ ప్రకటించేశారు. సీఎం తన సొంత గడ్డ పైనుంచి చేసిన ఈ ప్రకటనతో కాంగ్రెస్ నేతల్లో ఊపు కనిపిస్తోంది. మిగిలిన 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉండగా.. బీఆర్ఎస్ నుంచి ఇటీవల పార్టీలో చేరిన నలుగురికి సీట్లు కన్ఫార్మ్ అయినట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేశ్ నేతకు అదే స్థానం కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక.. బీజేపీ కూడా దూకుడు పెంచింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 13.90 శాతం ఓట్లు సాధించి 8 అసెంబ్లీ సెగ్మెంట్లను గెలుచుకుంది. అదే ఊపుతో మరిన్ని లోక్ సభ స్థానాలను కైవసం చేసుకోవాలనుకుంటుంది. తెలంగాణలో 10 రోజుల పాటు సాగే విజయ సంకల్ప్ యాత్రతో లోక్ సభ ఎన్నికల కోసం మొదటి దశ ప్రచారాన్ని ఇప్పటికే ప్రారంభించి మంచి జోష్ మీద ఉంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడకముందే బీజేపీ 10 లోక్ సభ నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. సికింద్రాబాద్, నిజామాబాద్, కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి పార్టీ సిట్టింగ్ ఎంపీలనే కొనసాగించాలని బీజేపీ అధిష్టానం నిర్ణయించింది. దీంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డి ఈ ముగ్గురితో పాటు మరో ఏడు నియోజకవర్గాలకు అభ్యర్థుల ఆమోదం కోసం బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీకి జాబితాను పంపించింది. శనివారం బీజేపీ పార్లమెంటరీ బోర్డు మీటింగ్ జరిగిన రెండ్రోజుల్లో తొలి జాబితా రిలీజ్ చేసేందుకు బీజేపీ రెడీ అవుతోంది. మొత్తానికి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు అన్ని పార్టీలు ఫుల్ ఫోకస్ పెట్టడంతో.. తెలంగాణలో ఎన్నికల వేడి మరింత పెరిగింది.

## అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈసీఐ సంచలన నిర్ణయం




విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, అమరావతి:
ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సందర్భంగా అధికారుల బదిలీలపై భారత ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నిబంధనల్లో భాగంగా మూడేళ్లు సర్వీసు దాటిన అధికారులు.. ఒకే పార్లమెంటు నియోజకవర్గంలో ఉండకూడదని ఈసీఐ స్పష్టం చేసింది. ఈ తరహా కేసులను తీవ్రంగా పరిగణిస్తామని రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్గదర్శకాల ప్రకారం అధికారుల పోస్టింగ్.. రెండు వేర్వేరు జిల్లాలకు జరిగినా, ఒకే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉండకూడదని స్పష్టం చేసింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా బదిలీలు చేస్తే తగిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. సదరు అధికారులు ఎన్నికల విధులకు ఆటంకం కలిగించకుండా ఈసీఐ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపింది. అధికారుల బదిలీలు రెండు వేర్వేరు పార్లమెంటు నియోజకవర్గాల్లో ఉండేలా చూడాలని రాష్ట్రాలకు సూచించింది. ఎన్నికల నిబంధనల మేరకు బదిలీ చేసినట్టు మభ్యపెట్టకుండా యథాతథంగా అమలు చేయాలని తేల్చి చెప్పింది. ఇప్పటివరకూ చేసిన అన్ని బదిలీలకూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని పేర్కొంది. ఎన్నికలతో సంబంధం ఉన్న వారితో పాటూ పర్యవేక్షణ స్థాయిలో ఉన్న అధికారులు ఒకే ప్రాంతంలో మూడేళ్లుగా ఉంటే.. బదిలీ చేయాల్సిందేనని ఈసీఐ తేల్చి చెప్పింది. ఎన్నికల్లో సమాన అవకాశాలు లేకుండా చేసే వారిపట్ల ఏమాత్రం ఉపేక్షించేది లేదని తెలిపింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు పూర్తైన 5 రాష్ట్రాల్లో సీనియర్ స్థాయిలోని అధికారులపైనా బదిలీ వేటు వేసినట్టు స్పష్టం చేస్తూ.. భారత ఎన్నికల సంఘం నోట్ విడుదల చేసింది.

## అర్ధ నగ్న దీక్ష ప్రారంభించిన ముంపు బాధితుడు

- తొమ్మిదవ రోజు కొనసాగిన దీక్ష
- స్పందించని అధికార యంత్రాంగం



విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, రేవల్లి :
వనపర్తి జిల్లా, రేవల్లి మండలం బండరాయిపాకుల గ్రామానికి చెందిన సుకుమార్ రెడ్డి తనకు రావాల్సిన ముంపు నివాసిత పరిహారం గురించి ధర్నా చేస్తున్న విషయం తెలిసిందే, తొమ్మిదవ రోజు కొనసాగిన కానీ ఇప్పటి వరకు కూడా సంబంధిత శాఖ అధికారుల నుంచి ఏలాంటి సమాచారం లేకపోవడం వల్ల అధికారుల తీరుకు నిరసనగా శనివారం అర్ధ నగ్నంగా దీక్ష ప్రారంభించాడు. గత ప్రభుత్వం చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో రెండవ ప్యాకేజ్ ఏదుల వీరాంజనేయ రిజర్వాయర్ లో బండరాయిపాకుల ముంపు గ్రామం, కానీ సంబంధిత గ్రామ పౌరులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు ఎవరూ సరిగా స్పందించకపోవడం శోచనీయం.కాగా ముంపు బాధితునికి వివిధ వర్గాలు, పార్టీల ఆదరణ పెరిగింది, కానీ అధికారులు స్పందించక వారి తీరు మారడం లేదు, పాత బండరాయపాకుల గ్రామంలో ఉన్న ప్రజలు రోజు రోజుకు ఖాళీ అవుతున్నదున, ఇప్పటికే దాదాపు చాలా భాగం ఖాళీ అయిపోయారు, బాధితుడు సుకుమార్ మాట్లాడుతూ గత 36 నెలలు నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్న పునరావాసము అమౌంట్ ఇవ్వడం లేదు, కొత్త గ్రామంలో నివాస స్థలం ఇవ్వలేదు, ఖాళీ ఆవుతున్నదునా పాత గ్రామంలో దొంగల బెడద ఎక్కువ అయింది. మాకు భద్రత కల్పించాలి అని . అధికారుల తీరును నిరసనగా మేము తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నాం అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు అని పత్రిక ముఖంగా తన బాధను వ్యక్తం చేశారు. ఈ విషయం పై రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి సంప్రదించగా వచ్చే వారంలో సుకుమార్ రెడ్డి కి సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారం అవుతుంది అని సమాచారం ఇచ్చారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, రేవల్లి :
వనపర్తి జిల్లా, రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో ఉన్న జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో విద్యార్థులు ఉపాధ్యయులై, జిల్లాస్థాయి అధికారులుగా విద్యార్థుల తో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం నిర్వహించారు. తమ తోటి విద్యార్థుల కు సహచర విద్యార్థులూ ఉపాధ్యాయులుగా మరి పాఠాలు చెప్పడం వారి యొక్క విద్యాభివృద్ధి కి ఉపయోగపడుతుందని, విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివి ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొంది పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు బృందం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుంది

- కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి



విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :
పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రహదారి నిర్మాణ పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ప్రారంభించారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు రహదారి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఈ రమేష్ నాయుడు, పంచాయతి కార్యదర్శి రాకేష్,కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, సాయిరెడ్డి, కావలి చిన్నోడు, దాది శేఖర్,దాది రాముడు, మాజీ సర్పంచ్ హనుమన్న, మన్యం,రాంపోగు ఆంజనేయులు, చిన్న కిష్టన్న, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



## క్యాతనపల్లి నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక

- జర్నలిస్టులకు సంక్షేమానికి కృషి చేస్తా
- అధ్యక్షులు పిలమాల్ల గట్టయ్య

విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, రామకృష్ణాపూర్ :
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో ప్రెస్ క్లబ్ క్యాతనపల్లి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాజీ అధ్యక్షులు తాండ్ర సతీష్, వెంగలదాస్ సంతోష్ కుమార్ తెలిపారు.శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులు పిలుమల్ల గట్టయ్య, ప్రధాన కార్యదర్శి గంగారపు గౌతం కుమార్, కోశాధికారి మారపెల్లి వేణుగోపాల్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు తాండ్ర సతీష్, వెంగళదాస్ సంతోష్ కుమార్, ముఖ్య సలహాదారుడు ఈదునూరి సారంగరావు, కార్యనిర్వాహణ అధ్యక్షులు అరెల్లి గోపికృష్ణ, ఉపాధ్యక్షులు నాంపల్లి గట్టయ్య ప్రచార కార్యదర్శి కొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శి బండ అమర్నాథ్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పిలుమాళ్ళ గట్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు రావాల్సిన సంక్షేమ పథకాల కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం వార్తల రూపంలో సమస్యల పరిష్కారానికి శ్రమిస్తానన్నారు. జర్నలిస్టులకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, సింగరేణి, ప్రభుత్వ అధికారులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో సభ్యులు ప్రసాద్, గంగన్న, స్వామి, సదానందం, శ్రీనాథ్, రవి, వెంకటస్వామి పాల్గొన్నారు.

## ముంబై ఎయిర్‌పోర్ట్‌లో భారీగా బంగారం పట్టివేత



విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, ముంబై :
ముంబై ఎయిర్‌పోర్ట్‌లో భారీగా బంగారం పట్టుబడింది. సుమారు రూ.2 కోట్లకుపైనే విలువ చేసే బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం 12 వేర్వేరు కేసుల్లో 4.65 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ రూ.2.49 కోట్లకుపైనే ఉంటుందని అంచనా. బంగారాన్ని బట్టలు, ప్లాస్టిక్ ప్లేట్లు, టాంగ్ పౌడర్, క్యాబిన్ బ్యాగుల్లో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

## అక్షరంతో ప్రశ్నిస్తే ఆయుధాలతో దాడులా

- రేవంత్‌ను నిలదీసిన బాల్క సుమన్



విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, హైదరాబాద్:
తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ .. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో నిజంగానే ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎన్‌కౌంటర్లు.. కాల్చివేతలు అని తెలిపారు. ప్రశ్నించే గొంతుకలపై ప్రజాపాలన అని చెప్పుకుంటూ దాడులు చేస్తున్నారు. సీనియర్ జర్నలిస్టు శంకర్‌పై కాంగ్రెస్ గుండాలు పథకం ప్రకారం దాడి చేశారు. చంపాలని పాశవికంగా దాడికి పాల్పడ్డారన్నారు. ఇలాంటి పాశవిక దాడిని తెలంగాణ బుద్ధి జీవులు, సమాజంలోని అన్ని వర్గాలు ఖండించాలన్నారు. అక్షరంతో ప్రశ్నిస్తే ఆయుధాలతో దాడి చేయడమే ఇందిరమ్మ రాజ్యమా..? దీనిపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని బాల్క సుమన్ డిమాండ్ చేశారు.

## కొత్త న్యాయ చట్టాలు జూలై నుంచి అమలు




విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, న్యూఢిల్లీ:
భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ) స్థానంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వ కొత్త న్యాయ చట్టాలను రూపొందించిన విషయం తెలిసిందే. ఆ న్యాయ స్మృతులకు చెందిన బిల్లులు కూడా ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందాయి. అయితే జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలు కానున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఐపీసీ స్థానంలో భారతీయ న్యాయ సంహిత పేరుతో కొత్త చట్టాలను తయారు చేసిన విషయం తెలిసిందే. ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కూడా కేంద్రం ఇటీవల రద్దు చేసింది. వాటి స్థానంలో కూడా కొత్త బిల్లులను రూపొందించి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత %--% 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత %--% 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు %--% 2023'ను రూపొందించింది. ఈ మూడు బిల్లులను హోంమంత్రి అమిత్‌షా శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఆ మూడు బిల్లులో పార్లమెంట్‌లో పాసయ్యాయి.

## తెలంగాణ ప్రణాళికా సంఘం ఉపాధ్యాక్షులుగా జిల్లెల చిన్నారెడ్డి



విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :
తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా మాజీ మంత్రి జి చిన్నారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా నియాకమైన చిన్నారెడ్డి కేబినెట్ హోదాను కలిగి ఉండనున్నారు. తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా మాజీ మంత్రి జి చిన్నారెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా నియాకమైన చిన్నారెడ్డి కేబినెట్ హోదాను కలిగి ఉండనున్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గం నుంచి చిన్నారెడ్డి పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కానీ అంతలోనే చిన్నారెడ్డి పేరును తొలగిస్తూ మేఘా రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. మేఘా రెడ్డి.. నిరంజన్ రెడ్డిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. జి చిన్నారెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985లో యువజన కాంగ్రెస్ నేతగా ఉన్న చిన్నారెడ్డి.. వనపర్తి నియోజకవర్గంలో పోటీ చేసి టీడీపీ అభ్యర్థి బాలకృష్ణయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. 1989లో మళ్లీ పోటీ చేసి బాలకృష్ణయ్యపై విజయం సాధించి, తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు చిన్నారెడ్డి. 1994 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రావుల చంద్రశేఖర్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 1999 ఎన్నికల్లో రావుల చంద్రశేఖర్ రెడ్డిపై చిన్నారెడ్డి 3,500 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లోనూ గెలుపొందారు. వైఎస్సార్ కేబినెట్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు. 2009 ఎన్నికల్లో రావుల చేతిలో ఓటమి పాలయ్యారు చిన్నారెడ్డి. 2014 ఎన్నికల్లో చిన్నారెడ్డి గెలుపొందారు. మొత్తంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు చిన్నారెడ్డి. 2018 ఎన్నికల్లో నిరంజన్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. 2021లో జరిగిన హైదరాబాద్ %--% రంగారెడ్డి %--% మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూశారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ మంత్రి

- మాజీ మంత్రి, మాజీ ఎం.పి రావుల





విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :
ఘనపూర్ మండలానికి చెందిన గట్టుకాడిపల్లి అల్మేర్ మంగ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇట్టి బ్రహ్మోత్సవాలలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ,మాజీ ఎం.పి రావుల. చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.వీరికి ఆలయ కమిటీ,పూజారులు ఘనంగా స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గట్టుకాడిపల్లి వేంకటేశ్వర స్వామి మహిమానితులని ఈ ఆలయ అభివృద్ధికి సహకారం అందించామని రాబోవు రోజులలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం జాతరలోరావుల మిఠాయిలు పంచి నాయకులను, కార్యకర్తలను ఉత్సహపరిచారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శేషచారి, ఎం.పి.పి కృష్ణ నాయక్,సర్పంచులు వెంకట రమణ,దేవేందర్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, సింగిల్ విండో ఛైర్మెన్ మురళిదర్ రెడ్డి,సత్యం,పెద్ద ఆంజనేయులు గౌడ్,చిన్న ఆంజనేయులు గౌడ్, బాలస్వామి,అమరేందర్, మల్లేష్ గౌడ్,ప్రతాప్,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వినియోగం బిల్లుకు జర్మన్ పార్లమెంట్ ఆమోదం




విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, జర్మనీ :
గంజాయి నియంత్రిత సాగు, పరిమిత వ్యక్తిగత వినియోగానికి జర్మనీ గ్రీన్‌సిగల్ ఇచ్చింది. కాగా ప్రతిపక్ష పార్టీలు, వైద్య సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పటికీ గంజాయి నియంత్రిత సాగు, పరిమిత వ్యక్తిగత వినియోగానికి జర్మనీ ఆమోదించింది. ఈ చట్టం ప్రకారం నియంత్రిత విధానంలో గంజాయి సాగు చేసే వారి దగ్గర నుంచి రోజుకు 25 గ్రాముల వ్యక్తిగత వినియోగం ప్రాతిపదికన గంజాయి కొనుగోలు చేసే అవకాశం ఈ బిల్లు కల్పించింది. ఇంతే కాకుండా ప్రతి ఇంట్లో మూడు గంజాయి మొక్కలను కూడా పెంచుకునే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశ పెడుతూ జర్మనీ ఆరోగ్యశాఖ మంత్రి కార్ల్ లాటర్బాక్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జర్మన్ దేశంలో ఉన్న పరిస్థితిలో ఈ చట్టానికి ఆమోదం తెలపడం మనందరికీ ఎంతైనా అవసరం ఉందన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో యువత బ్లాక్ మార్కెట్‌లో కొని గంజాయిని సేవిస్తోంది అనే విషయాన్ని





## పార్లమెంట్ ఎన్నికల నోడల్ అధికారులు నిబంధతతో విధులు నిర్వహించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, వనపర్తి బ్యూరో :
రానున్న పార్లమెంట్ ఎన్నికలకు నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను నిబంధతతో బాధ్యతాయుతంగా నిర్వహించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల సంసిద్ధత పై అదనపు కలెక్టర్ ఎం నాగేష్ కలిసి నోడల్ అధికారులతో బేటి అయ్యారు. విధుల పట్ల దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రసంగిస్తూ నోడల్ అధికారులు అందరూ వారికి కేటాయించిన విధులను బాధ్యతను ఎన్నికల నిబంధనల ప్రకారం బాధ్యత తంగా నిర్వహించాలని అన్నారు. ప్రతి అధికారిఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పేజీని తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఎన్నికల నిధులు సక్రమంగా పూర్తి చేసేందుకు నోడల్ అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకుని వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. శాంతి భద్రతలు సమస్యలు లేవనెత్త కుండ పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకుని ఎన్నికల విధులు నిర్వహించాలని అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చునని చెప్పారు. ఓటు ప్రాధాన్యత ఓటు హక్కు పై కళాశాలలో స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సి విజిల్ ఫిర్యాదుల స్వీకరణ పోస్టల్ బ్యాలెట్ లాగే పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్త నిర్వహించాలని సూచించారు. ఈవీఎంల తరపు అదే విధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టార్ అధికారులకు వాహనాలు కేటాయింపు పోలింగ్ సిబ్బందికి కావలసిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలనిన్నారు. జిపిఎస్ ట్రాక్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాలలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్లక్ష్యం వహించడం బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రగా పరిగణించ పడుతుందని అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నాగేష్, వనపర్తి రెవెన్యూ డివిజన్ అధికారాలు పద్మావతి, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి జిల్లా కలెక్టర్ సి సెక్షన్ అధికారి రమేష్ రెడ్డి, కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## కోదాడలో కోర్టు కాంప్లెక్స్ భవనాలకు శంకుస్థాపన చేసిన హైకోర్ట్ సీజే



విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, హైదరాబాద్ :
జిల్లాలోని కోదాడలో హైకోర్ట్ చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే శనివారం పర్యటించారు. నాలుగు కోర్టు కాంప్లెక్స్ భవనాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం సబ్ కోర్ట్, అదనపు కోర్టు సేవలను ప్రారంభించారు. ఆయన వెంట మరో నలుగురు న్యాయమూర్తులు కూడా ఉన్నారు. కాగా, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్‌లో జడ్జి ఎన్. రాజేశ్వరరావు సబ్ కోర్టు నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అలాగే భూపాల పల్లి ఏరియాలోని కృష్ణ కాలనీలో జిల్లా కోర్టుకు కేటాయించిన 11 ఎకరాల స్థలాన్ని కూడా న్యాయమూర్తి పరిశీలించారు. అక్కడి నుంచి సబ్ కోర్టుకు చేరుకొని కార్యాలయాలను పరిశీలించారు. జిల్లా కోర్టులో మొక్కలు నాటి ఇ- కోర్టు సర్వీస్ సెంటర్‌ను ప్రారంభించారు.



## ఆర్కే వన్ ఏ గని వద్ద సమ్మక్క, సారక్క జాతరలో చివరి ఘట్టం

విశ్వసేన వాయిస్, , ఫిబ్రవరి 24, రామకృష్ణాపూర్ :
రామకృష్ణాపూర్ లోని ఆర్కే వన్ ఏ గని సమీపంలో సమ్మక్క,సారక్క జాతర అంగరంగ వైభవంగా,అధిక సంఖ్యలో భక్తుల రద్దీతో ముగింపు దశకు చేరుకున్నది. శనివారం సమ్మక్క సారక్క గద్దెల వద్ద జాతర చివరి రోజు కోయపూజారులచే సంప్రదాయ పూజలుజరిపించి అమ్మవార్లను జనంలో నుండి వనంలోనికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మందమర్రి సింగరేణి అధికారులు,యూనియన్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## సుక్మా జిల్లాలో ఎన్‌కౌంటర్ : మావోయిస్టు మృతి

**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, సుక్మా:**
ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఓ మావోయిస్టు చనిపోయాడు. శనివారం ఉదయం సుక్మా జిల్లాలోని బుర్కలంకా అటవీ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ జవాన్లు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో వారికి తారసపడిన మావోయిస్టులు.. కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోయారు. ప్రతిగా పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మరణించాడని జిల్లా ఎస్పీ కిరణ్ చౌహాన్ చెప్పారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. అతడిని గుర్తించాల్సి ఉందన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతున్నదని తెలిపారు.





## విషాదం.. ట్రాక్టర్ బోల్తా పడి 15 మంది మృతి

**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24,కస్‌గంజ్:**
ఉత్తరప్రదేశ్‌లోని కస్‌గంజ్ జిల్లాలో యూపీలో విషాదం చోటు చేసుకుంది. శనివారం చెరువులో ట్రాక్టర్ బోల్తా పడటంతో 8మంది పిల్లలు సహా..15 మంది మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలోని ఎటాహ్ జిల్లాకు చెందిన కొంత మంది ప్రజలు పౌర్ణమి సందర్భంగా గంగానదిలో పుణ్యస్నానం చేసేందుకు కస్‌గంజ్‌లోని కదర్‌గంజ్ ఘాట్ వద్దకు ట్రాక్టర్‌లో వెళ్తున్నారు. ఈ క్రమంలో రియావ్‌గంజ్ పాటియాలీ రోడ్డులోని గధారు గ్రామ సమీపంలో రోడ్డుపై వెళ్లున్న కారును ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో వెంటనే అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది పిల్లలు, ఏడుగురు మహిళలు ఉన్నట్టు అలీఘర్ రేంజ్ ఐజి శలభ్ మాథుర్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సీఎం యోగీ ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మెరుగైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

### కాలిఫోర్నియాలో
## ఘోర రోడ్డు ప్రమాదం 8 మంది మృతి

**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, కాలిఫోర్నియా :**
అమెరికాలోని సెంట్రల్ కాలిఫోర్నియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇక్కడ ఓ వ్యాను లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. ఈ ఘటన సెంట్రల్ కాలిఫోర్నియాలోని మదేరా సిటీలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుందని స్థానిక



అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న ఏడుగురు రైతులతో పాటు పికప్ ట్రక్కు డ్రైవర్ మరణించినట్లు పోలీసులు తెలిపారు. కాగా, మదేరా సిటీ సమీపంలో ఉదయం 6:15 గంటలకు ప్రమాదం జరిగిందని సెంట్రల్ కాలిఫోర్నియా అధికారి జేవియర్ రువల్కాబా తెలిపారు. ఈ ప్రమాదంలో వ్యాన్ పూర్తిగా దెబ్బతినడం బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న ఓ రైతు గాయపడ్డాడు.. అతన్ని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రిలో చేర్చారని రువల్కాబా చెప్పారు.

## నితీశ్ నన్ను సీఎం చేశారు.. బలపరీక్షలో మద్దతిచ్చి ఆ రుణం తీర్చుకున్నా
### జితన్ రామ్ మాంఝీ

**విశ్వసేన వాయిస్, , ఫిబ్రవరి 24, పాట్నా:**
బీహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వానికి తాను మద్దతిచ్చి ఆయన రుణాన్ని తీర్చుకున్నానని మాజీ సీఎం, హిందుస్థానీ అవామ్ మోర్చా (హెచ్ఏఎం) చీఫ్ జితన్ రామ్ మాంఝీ తెలిపారు. తన సహకారం లేకపోతే నితీశ్ కుమార్ ప్రభుత్వం పడిపోయి ఉండేదని అన్నారు. శుక్రవారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న మాంఝీ, గతంలో నితీశ్



కుమార్ తనను ముఖ్యమంత్రి చేశారని చెప్పారు. ఎన్డీయేలో చేరి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నితీశ్ కుమార్ ప్రభుత్వానికి అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా 122 ఓట్లు మెజార్టీ కావాల్సి ఉందన్నారు. కాగా, తమ పార్టీ నాలుగు సీట్ల మద్దతుతో నితీశ్ కుమార్ ప్రభుత్వానికి 125 ఓట్లు లభించాలని జితన్ రామ్ మాంఝీ తెలిపారు. తమ నాలుగు సీట్ల మద్దతు లేకపోతే 121 సంఖ్యతో నితీశ్ కుమార్ ప్రభుత్వం కూలిపోయేదని చెప్పారు. 'ఆయన (నితీశ్ కుమార్) నన్ను ముఖ్యమంత్రిని చేశారు. ఇప్పుడు నేను ఆ రుణం తీర్చుకున్నానని చెబుతున్నా' అని అన్నారు. అలాగే ఎన్డీయేలో చేరడం ద్వారా నితీశ్ కుమార్ సరైన నిర్ణయం తీసుకున్నారని మాంఝీ తెలిపారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం అమలుకు తాను కృషి చేస్తానని చెప్పారు.

## వినతి పత్రం స్వికరణ నిరకరణ.....
### ధర్నా చేపట్టిన పి. వై. ల్ - పి.డి.స్. యు సంఘం నాయకులు

**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, ఖమ్మం :**
శుక్రవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు పై జరిగిన కాకతీయ స్కూల్ బస్సు ఆక్సిడెంట్ ఘటన పై పి.డి. యస్. యూ పి. వై. యల్ జిల్లా నాయకులు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్ళగా వినతిపత్రం తీసుకోవడానికి డి. టి. ఓ అఫ్రీన్ సిద్ధికి మేడం ఛాంబర్ లోకి అనుమతించక పోవడంతో




పాటు వినతి పత్రం తీసుకోపోవడాన్ని నిరసిస్తూ పి.డి. యస్. యూ పి. వై. యల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదే డి. టి. ఓ అఫ్రీన్ సిద్ధికి ఆఫీస్ ఛాంబర్ నందు ధర్నా చేయడంతో ప్రైవేట్ స్కూల్ ఫిట్నెస్ లేని బస్సుల నడుపుతున్నా స్కూల్ యాజమాన్యం పై డి. టి. ఓ అధికారిని అఫ్రీన్ సిద్ధికి ఆఫీసర్ పై చర్యలు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి. యస్. యూ పి. వై. యల్ వెంకటేష్, రాకేష్ లు మాట్లాడుతూ. .ప్రతి ఏటా మే 15లోగా స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ చేయించాల్సినా స్కూల్స్ యాజమాన్యం గడువు దాటి నెల గడుస్తున్నా ఇప్పటికీ పూర్తిస్థాయిలో బస్సులకు సామర్థ్య పిట్ నెస్ పరీక్షలు చేయించని పరిస్థితి నేడు జిల్లా కనిపిస్తుందన్నారు.

స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మిడిల్ రాడ్స్ లేకుండానే పాత బస్ లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి, తల్లితండ్రులను, అధికారులను మభ్యపెడుతున్నా కూడా అధికారులు చర్యలు తీస్కోపావడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమైటి అని జిల్లా అధికారులను వారు సూటిగా ప్రశ్నించారు.

జిల్లా లో ఫిట్ నెస్ లేని బస్సుల్లో రోజూ వందల మంది విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నారన్నారు ...
జిల్లాలో పిటనెస్ లేని స్కూల్ బస్సుల వలన ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే జిల్లా రవాణా అధికారులు బాధ్యత వహిస్తారా లేక ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా అని వారు డి. టి. ఓ అధికారి పై వారు మండిపడ్డారు. పి.డి. యస్. యూ పి. వై. యల్ ఛాంబర్ లో చేస్తున్న ధర్నా కి 4గంటల తరువాత స్పందించినా డి టి ఓ అధికారి ఫిట్నెస్ లేని పర్మిషన్ లేని బస్సు ల పై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం తో ధర్నా ను విరమించారు. ఈ కార్యక్రమం లో పి.డి. యస్. యూ పి. వై. యల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరపు. లక్ష్మణ్, ప్రేమ్ సింగ్, జిల్లా నాయకులు కరుణ్, శ్రీకాంత్, సందీప్,ప్రసాద్, ప్రవీణ్య, అనిల్, లాల్ పాషా పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్..

- కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న నేతలు
- హైదరాబాద్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్




**విశ్వసేన వాయిస్, , ఫిబ్రవరి 24,హైదరాబాద్:**
గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన శోభన్ రెడ్డి.తార్నాక డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఫిబ్రవరి 25న ఆదివారం కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని డిప్యూటీ మేయర్ కార్యాలయ సభ్యులు వెల్లడించారు. కాగా కొద్దీ రోజులుగా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్న డిప్యూటీ మేయర్ పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. ఈమేరకు రాజీనామా లేఖను పార్టీ అధినేతకు పంపించారు. పార్టీలో ఉద్యమకారులకు మనగాడలేదంటూ రాజీనామా లేఖలో మోతె దంపతుల ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ శ్రీలతతో పాటు మరో ఆరుగురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలుస్తోంది.మాజీ హైదరాబాద్ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ చేరనున్నట్లు తెలుస్తోంది. ఆయన కోడలు రంగారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డితో కలసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసుకున్నారు. త్వరలో వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ చేరనున్నట్లు తెలుస్తోంది. వీరితో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సైతం సీఎం రేవంత్‌ను కలుసుకున్నారు. ఇక ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి సతీమణి వికారాబాద్ జెడ్పీ ఛైర్మన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు.మరోవైపు మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ దళిత నాయకుడు డీ రాజేశ్వర్‌రావు కాంగ్రెస్ గూటికి చేరారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. చాలకాలం పాటు ఆయనకు ఎమ్మెల్సీగా కొనసాగిన అనుభవం ఉంది. దివంగత నేత రాజశేఖర్‌రెడ్డికి అత్యంత ఆత్మీయుడిగా పేరు గడించారు. వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్సీగా చేశారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఫాలోవర్‌గా ఉన్నారు. స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు రాజేశ్వర్. ఈక్రమంలోనే త్వరలో మరింత మంది కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు క్యూ కట్టనున్నారు.

### కేంద్రంలో బీజేపీ సర్కారు ఉండటంవల్లే...
## దేశంలో నిరుద్యోగం పెరిగింది
### ప్రియాంకాగాంధీ

**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, ఉత్తరప్రదేశ్ :**
కేంద్రంలో బీజేపీ అధికారంవల్లే దేశంలో నిరుద్యోగం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సోనియాగాంధీ తనయ ప్రియాంకాగాంధీ విమర్శించారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర శనివారం ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాకు చేరుకోగా.. ఆయనతోపాటు ఆయన సోదరి ప్రియాంకాగాంధీ కూడా ఆ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికార బీజేపీపై విమర్శల వర్షం కురిపించారు. కేంద్రంలో పదేళ్లుగా



అధికారంలో ఉన్న బీజేపీ అసమర్థ వైఖరివల్లే దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని ఆమె విమర్శించారు. రాహుల్‌గాంధీ యాత్రకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి ఆమె ఇంకా ఏమన్నారంటే.. 'మీకు ఉద్యోగాలు రానంత వరకు ఎలాంటి సదుపాయాలు సమకూరవు. పేపర్ లీకేజీలు ఆగవు. అభివృద్ధి జరగదు.' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా మీరు ఎదుర్కొంటున్న అనుభవాలను బేరీజు వేసుకుని వచ్చే ఎన్నికల్లో మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రియాంకాగాంధీ జనానికి సూచించారు. కేంద్రంలో అధికారం చేతులు మారితేనే పేద ప్రజల తలరాతలు మారుతాయని అన్నారు.

## కూలీలతో ముగ్గురు మంత్రులు
### బాగోగులపై ఆరా!

**విశ్వసేన వాయిస్, , ఫిబ్రవరి 24,మేళ్ళచెరువు :**
నిత్యం సభలు, సమావేశాలు, సమీక్షలతోపాటు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలతో వారు నిత్యం ఎంతో బిజీగా ఉంటారు. బిజీగా ఉన్నా.. సమయం దొరికితే చాలు ప్రజలతో మమేకం అవుతారు. ఒకరు ధోవతి, మరోకరు తలపాగా, ఇంకొకరు సూటు బూటుతో కలిసిన ముగ్గురు మంత్రులు ఒకటయ్యారు. ఏకంగా ముగ్గురు మంత్రులు కలిసి మిర్చి తోటల్లో కూలీలతో హల్ చల్ చేశారు. వారెవరో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..సూర్యాపేట జిల్లా మేళ్ళచెరువు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం చింతలపాలెం మండలం కృష్ణాపురం మీదుగా మంత్రుల కాన్వాయ్ వస్తోంది. పక్కనే ఉన్న మిర్చి తోటల్లో కూలీలు పని చేస్తున్నారు. మండుటెండల్లో పనిచేస్తున్న కూలీలపై మంత్రుల కన్ను పడింది. వెంటనే కాన్వాయ్‌ని ఆపించిన మంత్రులు.. కూలీల వద్దకు వెళ్లారు. మిర్చి తోటల్లో తిరుగుతూ మిర్చి పంటలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ముగ్గురు మంత్రులు.అనంతరం మిర్చి తోటల్లో పనిచేస్తున్న కూలీలతో ముగ్గురు మంత్రులు పొలం గట్టుపై కూర్చుని ముచ్చటించారు. రోజువారీ కూలీ ఎంత వస్తుంది..? ఇక్కడ కూర్చున్న మంత్రులు తెలుసా అంటూ కూలీలను ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయంటూ అడిగి తెలుసుకున్నారు మంత్రులు. జనం కష్టసుఖాల్లో కాంగ్రెస్ సర్కార్ తోడుంటుందని భరోసా ఇచ్చారు ముగ్గురు మంత్రులు. కాంగ్రెస్ సర్కార్ అందిస్తున్న గ్యారెంటీల గురించి వారికి వివరించారు. ఈ క్రమంలోనే ఇకపై ఒకటో తేదీ నుంచి మీరు ఇంటికి కరెంటు బిల్లు కట్టవద్దని మంత్రులు సూచించారు. ఆరు గ్యారెంటిలను అన్నింటినీ అమలు చేస్తామని మంత్రులు స్పష్టం చేశారు. ఊహించని పరిణామంతో షాక్ అయ్యిన రైతులు కూలీలు.. మంత్రులు సరదాగా ముచ్చటించడంతో కూలీలు సంతోషం వ్యక్తం చేశారు.

## చక్కెర పరిశ్రమ ప్రారంభం..చెరకు సాగు ఒకేసారి
### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు


**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24,హైదరాబాద్:**
ఐదేండ్లలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) పూర్తి చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు సిఫార్సుల కమిటీ సందర్శించింది. చైర్మన్ శ్రీధర్ బాబు, సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి.. రైతులు, కార్మికులు, రాజకీయ పక్షాల అభిప్రాయాలను తెలుసుకున్నారు. చక్కెర పరిశ్రమను ప్రారంభించేందుకు కసరత్తు జరుగుతోందని శ్రీధర్‌బాబు తెలిపారు. చక్కెర



పరిశ్రమ ప్రారంభం, చెరకు సాగు ఒకేసారి జరగాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పరిశ్రమ పునరుద్ధరణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామన్నారు. లాభాల్లో ఉండే విధంగా ఫ్యాక్టరీని తిరిగి తెరిపించేందుకు ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. చెరకు రైతులకు పర్చేస్ ట్యాక్స్, సబ్సిడీని పరిశీలిస్తున్నామని, ట్రాన్స్ పోర్టు సబ్సిడీ, కొత్త వంగడాలపై దృష్టి సారించామని తెలిపారు.

### నేను సైతం... ప్రభుత్వానికి ఆర్థిక సాయంగా
## రూ. 20వేల పించన్ ను ప్రకటించిన రిటైర్డ్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్

**విశ్వసేన వాయిస్,ఫిబ్రవరి 24, ఖమ్మం :**
'మానవత్వం పరిమళించే మంచి మనసుకు స్వాగతం' అనే నాటి పాటకు సారూప్యమే 78 సంవత్సరాల రిటైర్డ్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గులాం జాఫర్ ప్రభుత్వ ఆర్థిక స్థితిని అర్థం చేసుకొని సంక్షేమ పథకాల అమలులో 'నేను సైతం' అనే దృక్పథంతో తనకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ రూ.20వేలను ఖమ్మం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు విలేకరుల సమావేశంలో తన మానవత్వాన్ని చాటుకున్నారు.





ఖమ్మం ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం నగరానికి చెందిన ఏఆర్ రిటైర్డ్ కానిస్టేబుల్ (పిసి 1336) గులాం జాఫర్ పాల్గొని మాట్లాడుతూ.. తాను 1981లో కానిస్టేబుల్ గా పదవీ విరమణ పొందానన్నారు. ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించి ప్రజా సంక్షేమ పథకాల అమలుకోసం తన వంతుగా పాటుపడుతున్నానని అన్నారు. అలాగే జిల్లాలో ఆర్థికంగా ఉన్నటువంటి మేధావులు, విద్యావంతులు, డాక్టర్లు, ఆసుపత్రి యాజమాన్యాలు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అధిక మొత్తంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించి రాష్ట్రంలోనూ, దేశంలోనూ సాయం చేసుటలో ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సలీం పాల్గొన్నారు. రిటైర్డ్ కానిస్టేబుల్ జాఫర్ ను సన్మానించిన ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ..78 ఏండ్ల వయసులో కూడా తనుకు వచ్చే ఫిబ్రవరి నెల పింఛన్ మొత్తాన్ని మానవత్వంతో రాష్ట్ర ప్రభుత్వానికి సాయంగా అందిస్తున్న గులాం జాఫర్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, జర్నలిస్టులందరూ శాలువతో సత్కరించి అభినందించారు.



## ఏపీ ఎన్నికల్లో టిడిపి ,జనసేన అభ్యర్థుల మొదటి జాబితా

**విశ్వసేన వాయిస్, ఫిబ్రవరి 24, అమరావతి :**

**జనసేన**
- భీమవరం - పవన్ కల్యాణ్
- నర్సాపురం - బొమ్మిడి నాయకర్
- తెనాలి - నాదెండ్ల మనోహర్
- రాజానగరం - బత్తుల బలరామకృష్ణ
- యలమంచిలి -సుందరపు విజయ్
- పెందుర్తి - పంచకర్ల రమేష్
- గాజువాక - సుందరపు సతీష్
- భీమిలి - వంశీకృష్ణ శ్రీనివాస్

**టీడీపీ అభ్యర్థులు**
- ఆముదాలవసల - కూన రవికుమార్
- ఇచ్చాపురం - బెందాళం అశోక్
- టెక్కలి - అచ్చెన్నాయుడు
- రాజాం - కొండ్రు మురళీమోహన్
- అరకు - దొన్ను దొర
- సాలూరు - గుమ్మడి సంధ్యారాణి
- అనకాపల్లి - పీలా గోవింద్
- నర్సీపట్నం - అయ్యన్నపాత్రుడు
- విశాఖ ఈస్ట్ - వెలగపూడి రామకృష్ణ బాబు
- విశాఖ వెస్ట్ - గణబాబు
- కొత్తపేట - బండారు సత్యానందరావు
- మండపేట - జోగేశ్వరరావు
- జగ్గంపేట - జ్యోతుల నెహ్రూ
- పెద్దాపురం - చినరాజప్ప
- తుని - యనమల దివ్య
- అనపర్తి - నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి
- ఉండి - మంతెన రామరాజు
- చింతలపూడి - సొంగా రోషన్
- దెందులూరు - చింతమనేని ప్రభాకర్
- ఏలూరు - బడేటి రాధాకృష్ణ
- గన్నవరం - యార్లగడ్డ వెంకట్రావు
- గుడివాడ - వెనిగండ్ల రాము
- మచిలీపట్నం - కొల్లు రవీంద్ర
- విజయవాడ సెంట్రల్ - బోండా ఉమామహేశ్వరరావు
- జగ్గయ్య పేట - శ్రీరామ్ తాతయ్య
- పర్చూరు - ఏలూరి సాంబశివరావు
- రేపల్లె - అనగాని సత్యప్రసాద్
- వేమూరు - నక్కా ఆనందబాబు
- కనిగిరి - ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
- కొండెపి - డోలా బాలవీరాంజనేయులు
- ఒంగోలు - దామచర్ల జనార్థన్
- ఎర్రగొండపాలెం - ఎరిక్సన్ బాబు
- మార్కాపురం - కందుల నారాయణరెడ్డి
- నెల్లూరు సిటీ - పొంగూరు నారాయణ



## ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జెపిఆర్ ట్రస్ట్ అధ్యక్షులు ఇడుపుల రాజు

**విశ్వసేన వాయిస్,ఫిబ్రవరి 24:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ రోహిత్ రాజుని జె పి ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు ఇడుపుల రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ చిన్న వయసులోనే జెపిఆర్ఎస్ ట్రస్ట్ ని స్థాపించి వివిధ సేవకార్యక్రమాలు చేస్తూ నిరుపేదల ఆదరణ పొందుతున్న ఇడుపుల రాజును అభినందించారు. ఇకముందు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో సంతాపురం ప్రవీణ్ , నరసింహారావు తదితరులు పాల్గొన్నారు .